


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక | 12 | కర్నూలు | మంగళవారం 04 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్

ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా మారుతోంది
ఏఐ సాంకేతికతలో ముందు వరుసలో ఇండియా
వికసిత భాతర్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్
మీడియాతో సిఎం చంద్రబాబు వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(శ్రీచక్ర) ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్ మారబోతోందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా భారత్ మారనుందని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికతలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. బీజేపీ, ఎన్డీఏకు ఎందుకు ఓట్లు వేయాలో చెప్పడానికి ఢిల్లీ వచ్చానని అన్నారు. ఢిల్లీ చూసిన ప్పుడు అందరిలో ఒక అభిప్రాయం వస్తుందని.. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం, రాజకీయం కాలుష్యం ఆరోగ్యానికి హానికరమన్నారు. ఢిల్లీలో కలుషితమైన నీరు ఉందని.. యమున కలుషితం అయిపోయింద న్నారు. వికసిత భారత్ రియాలిటీ అని చెప్పుకొచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మారుమోగుతోందని తెలిపారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించబోతోందని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారని తెలిపారు. పవర్, ఇన్సూరెన్స్, మైనింగ్ సహా పలు రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని. పలు రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఏపీలోనే తొలిసారి విద్యుత్ రంగం సంస్కరణలు తీసువచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బడ్జెట్ సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేస్తుందని.. అన్నదాత, యువత, మహిళలు ఈ బడ్జెట్ ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఇప్పటికే దేశ జనాభా లో 50శాతం కంటే ఎక్కువ ఆధారపడి ఉన్నారన్నారు. దీనిపై ఫోకస్ పెంచడం ద్వారా భారత్ ఫుడ్ సప్లయ్ చైన్‌లో గ్లోబల్ లీడర్ అవుతుందన్నారు. ఈరోజుల్లో వర్క్ ఫ్రమ్ హోం సాధారణం అయిపోయిందని.. ఇంట్లో కూర్చుని మరోవైపు వ్యవసాయం పర్యవేక్షించుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ బ్జడెట్ ద్వారా మరింత ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చారని.. సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు లేకుండా స్వయం సమృద్ధి కుటుంబ స్థాయిలో సాధ్యపడుతుందన్నారు. 'చాలా కాలం క్రితం ఒక మాట చెప్పా.. కమ్యూనిజం అయిపోయింది.. ఇప్పుడు టూరిజం మాత్రమే మిగిలి ఉంది అని. ఇప్పుడు అదే జరిగింది. చైనాలో కూడా అనుసరిస్తున్న విధానం కమ్యూనిజం కాదు. సరైన నాయకత్వంలో సరైన దిశలో దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న ఢిల్లీ, పంజాబ్‌లో రెండూ ఫెయల్యూర్ మోడల్స్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో డ్రైనేజీ వాటర్, డ్రింకింగ్ వాటర్ కలిసిపోతున్నాయన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించాలని అనుకున్నారని.. కానీ ఢిల్లీలో ఆ పథకాన్ని అమలు చేయలేదని.. అలా చేస్తే క్రెడిట్ మోడీకే వెళ్తుందని చేయలేదని అన్నారు. స్వచ్ఛ భారత్ కూడా అమలు చేయలేదని.. ఢిల్లీలో ఎక్కడ చూసినా దుర్గంధమే... చెత్తాచెదారమే అని విమర్శించారు. ఢిల్లీలో కొత్త మౌలిక వసతులు ఏవైనా కల్పించారా? ఎప్పుడో కట్టినవే తప్ప కొత్త ప్రాజెక్ట్స్ ఏమీ లేవన్నారు. ఎవరైనా ఢిల్లీకి ఉపాధి అవకాశాల కోసం వస్తారని... కానీ ఇప్పుడు అందరూ ఢిల్లీ విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దావోస్‌లో అందరూ ఇండియా గురించి మాట్లాడుతున్నారన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్టానికి ఆక్సిజన్ ఇచ్చారని.. రాష్ట్ర అభివృద్ధికి ఇంకా కష్టపడాలని అన్నారు. గత పాలనతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని వ్యాఖ్యలు చేశారు. బ్జడెట్‌లో రాష్టానికి కొంత ప్రయారిటి ఇచ్చారన్నారు. బ్జడెట్‌లో ఏం ఇచ్చారని కొందరు అంటున్నారని.... మన పేరు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 16 వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చర్చిస్తానని.. లోటు బ్జడెట్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని షహదారా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న చంద్రబాబు... షహదారా ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ఈరోజు ఏపీకి రానున్నారు సీఎం. నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు ఢిల్లీ నుంచి ఏపీ సచివాలయానికి చంద్రబాబు రానున్నారు. ఆర్టీజీతో పాటు ప్రభుత్వ పథకాల, కార్యక్రమాల అమలుపై ఫీడ్ బ్యాక్‌పై సమీక్ష చేయనున్నారు.

# ఏపికి నిధులిచ్చి ఆదుకోవాలి

గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం దివాళా
రంగాల వారీగా పవ్ పాయింట్ ప్రజెంటేషన్
ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతో చంద్రబాబు భేటీ




న్యూఢిల్లీ,ఫిబ్రవరి3((శ్రీచక్ర) ఆర్థికంగా గట్టెక్కించే చర్యలకు సహకరించాలని అరవింద్ పనగడియాను చంద్రబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలను పనగడియా దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో రంగాల వారీగా జరిగిన నష్టంపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయన వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకి తక్కువ జీడీపీ ఉంది. ఐదేళ్ల దుష్పరిపాలన తో రాష్ట్రం చాలా నష్టపోయింది. ఏపీ ఆర్థిక స్థితి దారుణంగా ఉందని.. అప్పులు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నీతిఆయోగ్ చెప్పింది. గత ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.లక్షన్నర కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. 2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. దీని కారణంగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా... పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా

# రైల్వే కేటాయింపుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు
కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు
రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(ఆర్ఎన్ఎ): తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడి మాటాడారు.'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీ రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ది పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# ఢిల్లీని లూటీ చేసిన బడేమియా, ఛోటేమియా

ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్, సిసిఓడియాలపై విమర్శలు
డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమన్న అమిత్ షా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3((శ్రీచక్ర) డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలుగత పది సంవత్సరాల్లో పురోగమించాయని, కానీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సాకులు చూపుతో కేంద్రంతో పోరాడిన కారణంగా ఢిల్లీ వెనుకబడిందని భారతీయ జనతా పార్టీ అగ్ర నేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జంగ్‌పురాలో ఒక బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్, ఆయన ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలను 'బడే మియాఁ, ఛోటే మియాఁ' అని పేర్కొన్నారు. వారిద్దరు ఢిల్లీని 'లూటీ చేశారు' అని ఆయన ఆరోపించారు. 'డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలు గడచిన పది సంవత్సరాల్లో ప్రగతి సాధించాయి. ఢిల్లీ వెనుకబడింది. వారు సాకులు చెబుతూ, ఏడుపుగొట్టు పిల్ల వలె కేంద్రంతో పోరాడసాగారు' అని కేంద్ర హోమ్ శాఖ మంత్రి పేర్కొన్నారు. జంగ్‌పురా అసెంబ్లీ సీటు నుంచి బిజెపి అభ్యర్థి తార్విందర్ సింగ్ మార్వాహ్‌పై పోటీ చేస్తున్న సిసోడియాపై అమిత్ షా సరికొత్త విమర్శనాస్త్రాలు సంధిస్తూ, మద్యం కుంభకోణం సందర్భంగా జైలుకు వెళ్లిన దేశంలో ఏకైక విద్యా శాఖ మంత్రి ఆయనే అని ఎద్దేవా చేశారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు అబద్ధాలు చెప్పారని, వారికి ఆయన చెత్త, విషపు నీరు, అవినీతి మాత్రమే ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. 'బడే మియాఁ, ఛోటే మియాఁ తప్పుడు వాగ్దానాలు చేసిన తరువాత ఢిల్లీని దోచుకున్నారు. వారిద్దరు ఎన్నికల్లో ఓడిపోబో తున్నారు' అని ఆయన అన్నారు. ఢిల్లీని ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దగల ఏకైక పార్టీ బిజెపి అని అమిత్ షా చెప్పార. యమునలో స్నానం చేస్తానన్న తన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయినందుకు కూడా కేజ్రీవాల్‌ను ఆయన దుయ్యబట్టారు. 'కేజ్రీవాల్ నదిలో స్నానం చేయలేదు, దానితో బిజెపి కార్యకర్తలు ఆయన కటౌట్‌ను నదిలో ముంచారు. నదిలో కాలుష్యం వల్ల కటౌట్ చాలా దెబ్బ తిన్నదని వారు గ్రహించి దానిని ఎయిమ్స్‌లో చేర్పించవలసి వచ్చింది' అని షా వ్యంగ్యోక్తి విసిరారు. యమున నది తీరాన్ని మూడు సంవత్సరాల్లో అభివృద్ధి చేస్తామని, ఢిల్లీ వాసులకు ఆయుష్మాన్ పథకం కింద ఉచిత ఆరోగ్యసేవలు అందిస్తామని బిజెపి అగ్ర నేత వాగ్దానంచేశారు. కేజ్రీవాల్ ముఖ్యమంత్రి కావడానికి ముందు ఇల్లు, కారు లేదా భద్రత వంటి అధికారపూర్వక సదుపాయాలు వినియోగించుకోబోనని వాగ్దానం చేశారని ప్రజలకు ఆయన గుర్తు చేశారు, కానీ, 'ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన కారు, భద్రత, బంగళా ఉపయోగించుకున్నారు, ఒక బంగళాతో సంతృప్తి చెందక ఆయన నాలుగింటిని కూలగొట్టి, డిజైనర్ పాలరాయి, రిమోట్ కంట్రోల్డ్ కర్టన్లు. మోషన్ సెన్సర్ లైట్లు, బంగారు కమోడ్, రూ. 50 కోట్లు ఖరీదు చేసే తివాచీ, రూ. 15 కోట్లు విలువ చేసే వాటర్ ప్యూరిఫయర్, అని షా ఆరోపించారు. సిసోడియాపై అమిత్ షా విరుచుకుపడుతూ, ఆ ఆప్ నేత విద్యను అలక్ష్యం చేశారని, దానికి బదులు ఢిల్లీలో ప్రతి మూల, మతపరమైన ప్రదేశాల సమీపాన కూడా మద్యం దుకాణాలు తెరిచారని ఆరోపించారు. 2016 చివర్లో పాకిస్తాన్ కేంద్రంగా గల ఉగ్రవాదులపై 'లక్షిత దాడుల' గురించి కూడా అమిత్ షా మాట్లాడారు. 'పాకిస్తాన్ ఉరి, పుల్వామాలలో దాడులకు పురికొల్పిండి, భారత ప్రధాని మన్మోహన్ సింగ్ కాదని, నరేంద్ర మోడీ అన్నది వారు మరిచారు. పది రోజుల్లోనే లక్షిత దాడుల నిర్వహణతో ఉగ్రవాదులను అంతం చేశాం' అని ఆయన చెప్పారు.

# వెయిట్ లిఫ్టర్‌కు అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్..

అమరావతి: ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఏపీకి మెడల్స్ క్యూ కడుతున్నాయి. పురుషుల 67 కిలోల విభాగంలో నీలం రాజు, 71 కేజీల మహిళల విభాగంలో పల్లవి ఇప్పటికే స్వర్ణ పతకాలు గెలుపొందారు. తాజాగా 87 ప్లస్ కిలోల కేటగిరీలో విజయనగరం జిల్లాకు చెందిన టి.సత్యజ్యోతి విజయ ఢంకా మోగించారు. కాంస్యం పథకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. కాగా, ఇప్పుడు సత్యజ్యోతికి ప్రశంసలు వెల్లువలా వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ యువ క్రీడాకారిణిని అభినందించారు.

# సంపాదకీయం

## యమునా కాలుష్యం నివారణపై కానరాని చిత్తశుద్ధి !

ఢిల్లీ ఎన్నికల పుణ్యమా అని..యమునా కాలుష్యంపై మరోమారు పతాక శీర్షికలో వార్తలు చెలరేగాయి. ఈ విషయంలో ఇంతకాలం అటు ఢిల్లీ ప్రభుత్వం కానీ, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ పట్టించు కోవడం లేదు. గంగా కాలుష్యం గురించి పదేళ్లుగా వల్లెవేస్తున్న మోడీ దానిని పునరుజ్జీవింపచేసే ప్రయత్నాలు పెద్దగా చేయడం లేదు. యమునా కాలుష్యానికి కారణం ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ధి లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ది పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్‌ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్‌ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ఢంకా బజాయిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు. ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్‌ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజ్రీవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్‌బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్‌కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను కేజ్రీవాల్ పోస్టు చేశారు. అమోనియో కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి. ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్టరాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యమునా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజ్రీవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు.

# రైతులకు న్యాయం చేయాలి..

### తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుల ఆందోళనలు..







మంత్రాలయం , ఫిబ్రవరి 3,(శ్రీచక్ర) : మంత్రాలయంలో రైతులు వారి తాతల తరం నుంచి సాగు చేస్తూ అనుభవంలో ఉన్న భూములను రైతులు అనుభవదారులుగా గుర్తించి రైతుల పేర్లను చేర్చి న్యాయం చేయాలని అటవీ శాఖ మాజీ రిటైర్డ్ కానిస్టేబుల్ రాగన్న , ఎంపిటిసి బోయ వెంకటేష్ ,వనికే నాగరాజు,ఏబులు రైతులతో కలిసి డిమాండ్ చేశారు. తమ పేర్లు మీద భూమిని రాఘవేంద్రస్వామి మఠం పేరుమీద మార్చాన్ని అందులో భాగంగా గ్రామ రైతులతో కలిసి సోమవారం రాఘవేంద్ర కూడలి నుంచి మంత్రాలయం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి , కార్యాలయంల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 80 ఏళ్ల తరబడి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని ఇప్పుడు భూమి లాక్కుంటే మా పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాఘవేంద్రస్వామి ఇక్కడికి రాక ముందు కూడా ఇది మంచాల గ్రామం ఉండేదని అప్పటికే పట్టా భూములు ఉన్నాయన్నారు.రెవెన్యూ , మఠం అధికారులు కలిసి పట్టా భూములు కూడా శ్రీ మఠం భూములుగా మారాయని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన వాపోయారు. తక్షణమే అన్లైన్ లో భూ రికార్డులో రైతులు పేర్లు వచ్చేవ విధంగా చూడాలని మంత్రాలయం తహశీల్దార్ రవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో , కయ్యూన్, వనికే గురురాజ్ ,సున్నం రఘు , వీరయ్య శెట్టి , మహిళలు , రైతులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో మహా కుంభాబిషేక మహోత్సవం

### -ఉరుకుందు ఈరన్న స్వామికి ప్రత్యేక పూజలు









మంత్రాలయం, ఫిబ్రవరి 3(శ్రీచక్ర) : మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండలం, ఉరుకుందు క్షేత్రంలో వెలసిన శ్రీ ఉరుకుందు ఈరన్న స్వామి మహా కుంభాబి షేక మహోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం మహా కుంభాబి షేకం మహోత్సవం వేడుకలు పురస్కరించుకుని, శ్రీ ఉరుకుందు ఈరన్న స్వామికి మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు, పుష్పగిరి మఠం పీఠాధిపతులు శ్రీ శంకరాచార్యులు, హాల్వి మఠం పీఠాధిపతులు శ్రీ మహంతేశా స్వామి వారి ఆధ్వర్యంలో విశేష అభిషేక పూజలు నిర్వహించారు. మహా కుంభాబి షేకంలో భాగంగా ఆలయ వేద పండితులు, అర్చకుల మంత్రోక్షరణల మధ్య వైభవంగా కళశ ప్రతిష్టాపన చేశారు. ఈ వేడుకలో మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఉరుకుందు ఈరన్న స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే ఎమ్మెల్సీ బిటి నాయుడు , టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మంత్రాలయం ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తమ కుటుంబ సభ్యులతో వేరు వేరుగా హాజరైన వారికీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు ఆ తర్వాత వారు స్వామివారి ఆశీస్సులు మరియు మంత్రాలయం రాఘవేంద్ర స్వామి పీఠాధిపతులు సుభూదేంద్ర తీర్థ స్వాములవారు, పుష్పగిరి పీఠాధిపతులు శంకరచార్యుల వారు ,హాల్విమఠం పీఠధిపతులు మహంతేశా స్వాములవారి ఆశీస్సులు పొందారు.

# అంగరంగ వైభవంగా ఉరుకుంద శ్రీ ఈరన్న స్వామి రాజ గోపురాల కలశ ప్రతిష్టాపన మరియు మహా కుంభాభిషేకం

**-ఆలయ సంప్రదాయల ప్రకారం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే శ్రీ వై సాయి ప్రసాద్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి**







మంత్రాలయం, ఫిబ్రవరి 3 (శ్రీచక్ర) : కౌతాళం మండలం ఉరుకుందు క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ (ఈరన్న) స్వామి దేవస్థానం నందు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరాజు అధ్యక్షతన సోమవారం ఆలయం నందు అంగరంగ వైభవంగా సాగిన నూతనంగా నిర్మించిన 5 రాజగోపురాలకు కలశ ప్రతిష్టాపన మరియు మహా కుంభాభిషేకానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి దంపతులు,మాజీ ఎమ్మెల్యే శ్రీ వై సాయి ప్రసాద్ రెడ్డి దంపతులు,వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి దంపతులకు,మాజీ ఎమ్మెల్యే శ్రీ వై సాయి ప్రసాద్ రెడ్డి దంపతులకు,శ్రీ వై ప్రదీప్ రెడ్డిలకు స్వాగతం పలుకగా,మాజీ ఎమ్మెల్యే శ్రీ సాయి ప్రసాద్ రెడ్డి ఒక కేజీ బంగారంతో చేయించిన శ్రీ ఈరన్న స్వామి విగ్రహంను ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి తలపై పెట్టుకొని స్వామి వారిని దర్శించుకొని, విగ్రహానికి ఆలయ అర్చకులకు అందజేశారు. అనంతం ఆలయ ఆవరణ లో ఏర్పాటు చేసిన యాగశాలకు వెళ్లి,5 రాజగోపురాలకు గాను 27 నూతన కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కలశాలను రాజగోపురాల మీదకు ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ,శ్రీ వై ప్రదీప్ రెడ్డి మోసుకొని వెళ్ళారు.తూర్పు రాజగోపురం మీద హాల్వి పీఠాధిపతి శ్రీ అభినవ మహేంతేష స్వామి నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన కలశాలను ప్రతిష్టించారు.అనంతరం ముఖ ద్వారం దగ్గర వినాయక విగ్రహానికి మరియు లక్ష్మి అమ్మ వారికి పంచలోహాలతో చేయించిన 2కిరీటాలు మరియు 2 ద్వజ తోరణాలను ఆలయ ఈఓ సమక్షంలో బహుకరించారు.



# అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య



మంత్రాలయం, ఫిబ్రవరి 3(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాల యం,రాఘవేంద్రపురంలోచా కలివసంత్ (32)అనా రోగ్యం కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శివాంజల్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు,చాకలి వసంత్ గత ఆరు నెలలుగా పైల్స్ నొప్పి, కడుపు నొప్పి తాళలేక ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య హేమవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవ పరీక్ష నిమిత్తం మృత దేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. హెడ్ కానిస్టేబుల్ ఎంవి రమణ ఆధ్వర్యంలో పోస్టు మార్టం చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు మృతుడి భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 5న జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు,




ఎమ్మిగనూరు,ఫిబ్రవరి,3 (శ్రీ చక్ర):-కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలు నిర్వహిస్తూ ఫిబ్రవరి 5న తెలుపు నిరసన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు, ఏఐటీయూసీ,ఐ ఎఫ్ టు యు మండల కార్యదర్శి బి.రాముడు,బి.విజయేంద్ర,, కే.ప్రసాద్, రైతు సంఘం నాయకులు ఎం.అబ్దుల్లా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు, రైతు సంఘం నాయకుల తో సమావేశం నిర్వహించారు.కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ, 29 చట్టాలను రద్దు చేస్తూ, కార్మిక వేతనాలపై నిబంధన విధిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసింది అన్నారు. అలాగే మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తామని ఢిల్లీ బార్డర్ లో చేసిన రైతాంగ పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీని దగా చేశారన్నారు. కావున ఫిబ్రవరి 5 వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించు నిరసన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిరాజు, ఎం.గిరిబాబు, పి.రాజు,యు.రమేష్ ,లక్ష్మి, నరసయ్య,కే.కృష్ణ, రామప్ప, ఏసన్న, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం లంక వద్ద సముద్రం కోత నిరోధానికి డిలైట్ కంపెనీ ప్రాజెక్టు పనులను వెంటనే చేపట్టాలి.




జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. భీమవరం ఫిబ్రవరి 3 (శ్రీ చక్ర)సోమవారం భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి న్యూఢిల్లీలోని డిలైట్ ప్రతినిధులతో వర్చువల్ గా సమావేశమై పీఎం లంక ప్రాజెక్టుపై సమీక్షించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పీఎం లంక వద్ద సముద్రపు కోత గురికావడంతో దానికి అడ్డుకట్ట వేసే ప్రాజెక్టుకు డిలైట్ కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అడ్డుకట్ట వాల్ నిర్మాణానికి ఇప్పటికే అలైన్మెంట్ రూపొందించి, నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దశలో స్థానిక రైతులు ఈ విషయమై అభ్యంతరాలను తెలియజేయడం, అలైన్మెంట్ ను మార్చవలసిందిగా కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ డిలైట్ ప్రతినిధులతో మాట్లాడుతూ అలైన్మెంట్ విషయమై నరసాపురం ఆర్డిఓ రైతులతో మాట్లాడి ఒక పరిష్కార మార్గాన్ని వారికి తెలిపి ఒప్పించడం జరిగిందని, గతంలో ప్రతిపాదించిన అలైన్మెంట్ ను ఆమోదిస్తున్నానని, దీని ప్రకారమే సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్ట్ పనులను ప్రారంభించి పూర్తిచేయాలని డిలైట్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ కోరడం జరిగింది. ఆర్డిఓ ప్రతిపాదనలను డిలైట్ కంపెనీ ప్రతినిధులు అంగీకరిస్తూ, ప్రాజెక్టు నిర్మాణానికి ఆమోదం తెలియజేయడం జరిగింది.వర్చువల్ సమావేశంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం ఇరిగేషన్ డిఈ సిహెచ్ వివిఎస్ సత్యనారాయణ, నరసాపురం తహసిల్దార్ పాల్గొన్నారు.

## ఏపికి నిధులిచ్చి ఆదుకోవాలి

మెదటిపేజీ తరువాయి...

గ్టటెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకుఅనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు. పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే... అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY

మంగళవారం 04 ఫిబ్రవరి 2025

## పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి :జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు,ఫిబ్రవరి,03 (శ్రీచక్ర): పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఆదోని వద్ద 51, పత్తికొండ ఆర్డీఓ వద్ద 39, కర్నూలు ఆర్డీఓ వద్ద 34, ఆదోని ఆర్డీఓ వద్ద 29, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 24 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.అదే విధంగా రెవెన్యూ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు రీఓపెన్ అయిన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 22ఎ గ్రీవెన్సులు జిల్లాలో సుమారు 326 ఓపెన్ అయ్యాయని, అందులో కృష్ణగిరి తహశీల్దార్ వద్ద 76, గోనెగండ్ల తహశీల్దార్ వద్ద 68 ఎక్కువ శాతం ఓపెన్ అయ్యాయని పరిష్కారం అయ్యే సమస్యను ఎప్పటికపుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల న్నారు. అదే విధంగా పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయడానికి ఆప్షన్ ఎనేబుల్ చేయడం జరిగిందని, కావున ఆడిట్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పత్తికొండ ఆర్డీఓ వద్ద 17, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 15, ఆర్డీఓ కర్నూలు వద్ద 10, డిఎస్ఓ వద్ద 2, ఎఓ కలెక్టరేట్, జిల్లా పురావస్తు అధికారి, జిల్లా కోఆపరేటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, డిఎస్పీ కర్నూలు, మున్సిపల్ కమిషనర్, వక్ఫ్ బోర్డు వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పు న పెండింగ్ లో వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

### ఏపీ ఎస్పీ అడిషనల్ కమాండెంట్ మహబూబ్ బాషా




కర్నూలు, ఫిబ్రవరి 3 (శ్రీచక్ర): ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని కర్నూలు ఏపీఎస్పీ అడిషనల్ కమాండెంట్ మహబూబ్ బాషా అన్నారు. పేద ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆయన ఆకాంక్షించారు. సోమవారం అమీ లియో హాస్పిటల్ సౌజన్యంతో ఏపీ న్యూస్24ఓ7 టీవీ ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు ఉచితంగా మందులను పంపిణీచేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడి పని చేసే శ్రామికులు,పేదలు, రోజువారి కూలీలు ఆరోగ్యం పట్ల అలసత్వం వీడాలని సూచించారు. అప్పుడప్పుడువైద్య పరీక్షలు చేయించుకొని, ఆరోగ్యవంతులుగా ఉండి కుటుంబానికి ఆసరాగా నిలబడాలన్నారు. పేద ప్రజల కోసం దాతృత్వ సంస్థలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకొని ఆరోగ్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఏపీన్యూస టీవీఛానల్ చైర్మన్ అబ్దుల్ సత్తార్ ,రాయలసీమ పుకార్ కమిటీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, దండగేరి దళిత నాయకురాలు అందే మీనా కుమారి తో పాటు అమిలియో హాస్పిటల్స్ సిబ్బంది ,డాక్టర్లు రమాదేవి, ప్రసన్న ,మేనేజర్ వరప్రసాద్, టెక్నీషియన్ కళ్యాణి తదితరులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరై వైద్య పరీక్షలు మందులను తీసుకున్నారు.

## కర్నూలు రేంజ్ డిఐజిని కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, ఫిబ్రవరి (శ్రీచక్ర): కర్నూలు జిల్లా నూతన ఎస్పీ గా భాద్యతలు స్వీకరించిన సంధర్భంగా విక్రాంత్ పాటిల్ కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ ను కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.



# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ



కర్నూలు, ఫిబ్రవరి 3 (శ్రీచక్ర): నగరంలో వివిధ కాలనీలకు సంబంధించి ప్రజలు తెలుపుతున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 15 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. ఏ.క్యాంపు లక్ష్మి గార్డేన్స్ నందు రహదారుల శుభ్రత, మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని స్థానికులు భాస్కర్ రెడ్డి, జయన్న, శంకర్ రెడ్డి తదితరులు విన్నవించారు. మహాలక్ష్మి నగర్ మిలటరీ కాలనీ నందు ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు బాగా పెరిగిపోయాయని, దానిని పందులు ఆవాసంగా మార్చుకున్నాయని స్థానికులు జి.రాజేష్ ఫిర్యాదు చేశారు. సంపత్ నగర్ నందు పూడికతీత పనులు, వీధి దీపాల మరమత్తులు, పార్కు అభివృద్ధి, పందులు, నీటి సమస్యలను పరిష్కరించాలని స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మల్లికార్జునరెడ్డి, వెంకటరమణ కోరారు. 27వ వార్డు ఆదిత్య నగర్ నందు మురుగు కాలువ నిర్మించాలని రైతు సంఘం నాయకులు ఎస్.లక్ష్మి రెడ్డి విన్నవించారు. ఇదే సమస్యను 18వ వార్డు జోహరపురం, 27వ వెంకటాద్రి నగర్ వాసులు మహేష్, గౌస్ తెలిపారు. 34వ వార్డు నిర్మల్ నగర్ నందు తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు ఎం.ఏ. బాబు, నర్సింహారావు, తదితరులు కోరారు. ఇదే సమస్యను ఎన్టీఆర్ నగర్ 10వ లైన్ వాసులు గౌస్ బాష, ఖాజా హుస్సేన్, జరీనా తదితరులు విన్నవించారు. పందిపాడు శివారులోని ఇందిరమ్మ కాలనీ నందు రహదారులు, మురుగు కాలువలు, వీధి దీపాలు, ఇంటి పన్ను, మంచి నీటి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు యూ.రాధిక, రవి, రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు కోరారు.

## రథ సప్తమి సందర్భంగా తితిదే ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాలు

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



కర్నూలు, ఫిబ్రవరి 3 (శ్రీచక్ర): రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని క్రెడో పాఠశాల నందు మంగళవారం ఉదయం 8-00 గంటలకు సామూహిక సూర్య నమస్కార కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, పాఠశాల యాజమాన్యం టి. శ్రావ్యలక్ష్మి, ఎస్.బి.కార్తిక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంతోపాటు విద్యార్థులలో జ్ఞాపకశక్తి, దేహం పటుత్వం కలుగుతుందని ఈ కార్యక్రమాలు తితిదే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, నిర్మల, హసీనా, సాయిశ్రీ, శశికళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, ఫిబ్రవరి 3 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈరోజు మొత్తం93ఫిర్యాదులు వచ్చాయి. బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 3 లక్షలు తీసుకొని బెంగుళూరు కు చెందిన మనీషా జాబ్ కన్సల్టెన్సీ పేరుతో మోసం చేసిందని కర్నూలు, ఎన్ ఆర్ పేట కు చెందిన సమీర్ ఫిర్యాదు చేశారు. నా కుమారుడు రాజు ప్రతి రోజు మద్యం సేవించి వచ్చి డబ్బులు ఇవ్వాలంటూ నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు,మద్దూర్నగర్ కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ లో గుడ్ క్రాప్ ఐటి సోల్యూషన్స్ ప్రవేట్ లిమిటెడ్ కు చెందిన చంద్రశేఖర్ నాయుడు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షల60వేలుతీసుకొని, 3 నెలల పాటు పని చేయుంచుకుని జీతాలు ఇవ్వకుండా, ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేశాడని కర్నూలు, పార్వతి నగర్ కు చెందిన కుర్వ ఆంజనేయులు, ఈశ్వర్ చందు ఫిర్యాదు చేశారు. టెలి గ్రామ్యాప్లోవచ్చిన ట్రేడింగ్ లింక్ ను క్లిక్ చేసి చిన్న చిన్న మొత్తాలు డిపాజిట్ చేశాను,లాభాలు వస్తున్నాయనే నమ్మకంతో పెద్ద మొత్తాలలో డిపాజిట్ చేసినప్పుడు డబ్బులు తిరిగి రాలేదని రూ. 61,600 సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయానని రికవరీ చేయించాలని కర్నూలు , ఎల్. వెంకయ్య నగర్ కు చెందిన విశ్వకార్తీక్ ఫిర్యాదు చేశారు. తెలియని వ్యక్తులు నాఅన్నపై దాడి చేయడంతో పాటు ఇంటికి వచ్చి దుర్భాషలాడుతున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, ఎన్టీఆర్ బిల్డింగ్స్, రాములవారి వీధికి చెందిన భవాని ఫిర్యాదు చేశారు. నా పొలం ప్రక్కన ఉన్న గఫూర్ అతని పొలంలోని ఎక్కువగా ఉన్న నీళ్ళనునా పొలంలోకి వదిలి పంట నష్టం చేస్తున్నాడని వృధా అవుతున్న నీళ్ళకు అడ్డు కట్ట వేయకుండా నా పై బెదిరింపులకు పాల్పడుతున్నాడని ప్యాలకుర్తి కి చెందిన ఖాజా బందే నవాజ్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

# వైభవంగా రామాయణం పరిక్షలు అభినందన సభ

### విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి



కర్నూలు, ఫిబ్రవరి 3(శ్రీచక్ర): విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జరిగిన రామాయణం పరిక్షలు నిర్వహించిన పాఠశాలల యాజమాన్యం,మొదటి స్థానం పొందిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందన సభ జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ రామాయణం మత గ్రంథం కాదనీ, భారతజాతీయ గ్రంథమనీ, సామాజిక రామాయణంలో ఉండే పాత్రలన్న సామాజిక సమరసతను తెలియజేసే మహా గ్రంథమని, నవంబర్ నెల మొదటివారంలో రాష్ట్రలో ×108 ప్రయివేటు పాఠశాలలో సుమారు 10 వేల మంది విద్యార్థులు పాల్గొని రామాయణం పరిక్షలు రాసిన అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి మాట్లాడుతూ తక్కువ సమయంలోనే కర్నూలు నగరంలో 15 పాఠశాలలు ఈ రామాయణం పరిక్షలలో పాల్గొన్నారని రాష్ట్రంలోనే 800 మంది విద్యార్థిని విద్యార్థులతో " 2 " వస్థానంలో కర్నూలు జిల్లా ఉండటం తమకెంతో గర్వకారణమని అన్నారు. అనంతరం పాఠశాలలో యాజమాన్యాలకు,ఉపాధ్యాయని,ఉపాధ్యాయులకు విద్యార్థినీ విద్యార్థులకు "జ్ఞాపికలు" అందజేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ రామాయణం పరిక్షల కన్వీనర్ జంపాల రాధిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామారణం పరిక్షల రాష్ట్ర కన్వీనర్ గూడా సుబ్రహ్మణ్యం, ఆదిత్య విద్యాలయం అధినేత, విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవయ్య, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, సహకార్యదర్శి ఈపూరి నాగరాజు,జిల్లా కోషాధికారి అయోధ్య శ్రీనివాస రెడ్డి, సహమాతృశక్తి కన్వీనర్ శ్రీమతి పావని, జిల్లా దుర్గా వాహిని కన్వీనర్ ఈపూరిలక్ష్మి, భరతమాత ప్రఖండ కార్యదర్శి ఉపేంద్రనాయక్,వరసిద్ధి వినాయక ప్రఖండ బజరంగ్ దళ్ కన్వీనర్ జే.పీ.సింగ్, పాల్గొన్నారు.



# మార్చి 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్..

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్..**




ఏలూరు,ఫిబ్రవరి,3: శ్రీ చక్ర రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం మార్చి 8వ తేదీ 2025 న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు, కుటుంబ వివాదాలు, చిట్ ఫండ్స్ వివాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, మున్సిపల్ ఆస్తి మరియు నీటి పన్నుల కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి శనివారం అన్ని కోర్టులలో ప్రీ లోక్ అదాలత్ సిటింగ్స్ నిర్వహిస్తున్నారని, మరియు పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వ నిర్వహిస్తున్నారని ఏలూరు కోర్టు పరిధిలోని కేసులనే కాకుండా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఇతర కోర్టుల పరిధిలోని కేసులను కూడ ఆన్లైన్ విధానం ద్వారా ఈ మధ్యవర్తిత్వం ద్వారా హాజరై తమ కేసులను రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కేసులలో సమస్యలు ఎదురైన 08812-224555 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని తెలిపారు. గత డిశంబరు 14వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అధాలతో వివిధ కేసులకు సంబంధించి 5,616 కేసులను పరిష్కరించుకొని కక్షిదారులు విముక్తి పొందారని, ఆదే విధంగా 2025 మార్చి 8వ తేదీన జాతీయ లోక్ అధాలత్ కు 3,746 కేసులను పరిష్కారానికి మధ్యవర్తిత్వం ద్వారా గుర్తించారని తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో గల 11 మండల లీగల్ సర్వీసెస్ కమిటీలతో కూడా కేసులను పరిష్కరించుకోవడానికి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అదే విధంగా ఇంకా కక్షిదారులు ఎవరైనా ఉంటే వారు కూడా మార్చ్ 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అధాలత్ లో పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు. కక్షి దారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# చికెన్ వ్యర్థాలు పట్టుకున్న సంఘం పోలీసులు




.సంగం. ఫిబ్రవరి 3. (శ్రీ చక్ర.).మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన పడమట పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని చాపల గుంతలు ఏర్పాటు చేసి ఉన్నారు. వీటికి సంబంధించిన కృష్ణా జిల్లా వాసులు చేపలకు సంబంధించి చికెన వ్యర్థాలను ఉపయోగిస్తున్నారు .వీటి వలన స్థానిక ప్రజలు అనారోగ్యం పాలై అనేక ఇబ్బందులు పడుతున్నారు. వీటికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నాటక రాష్ట్రం నుంచి చేపల గుంతల్లో వేసేందుకు అక్రమంగా తరలిస్తున్న కోళ్ల వ్యర్థాలను మండలంలోని పడమటిపాళెం వద్ద సంగం పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ప్రతి నిత్యం కర్నాటక నుంచి లారీల్లో డ్రమ్ముల్లో చికెన్ వ్యర్థాలు వేసుకుని తరలిస్తున్నారు. ఈ క్రమంలో నెల్లూరుపాళెం నుంచి పడమటిపాళెం, పల్లిపాళెం, ర్యాంపు తదితర గ్రామాల్లో సాగు చేస్తున్న చేపల గుంతల్లో వేసేందుకు రెండు లారీల్లో వచ్చిన 90 డ్రమ్ముల చికెన్ వ్యర్థాలను పట్టుకున్న సంగం పోలీసులు కొంత దూరంలో ఆటవి ప్రాంతంలో భారీ గోతులు తీసి పూడ్చివేశారు. కోళ్ల వ్యర్థాలు ఆక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేష్ తెలిపారు.




ఫోటో : పోలిసులు పట్టుకున్న కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న లారీ

# తీర ప్రాంత గ్రామాల పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**విద్యాశాఖ అధికారులను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





భీమవరం ఫిబ్రవరి 3 శ్రీ చక్రసోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరికలు, పాఠశాలలు పునర్వ్యవస్థీకరణపై డీఈవో, నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు , యలమంచిలి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలను పునర్వ్యవస్థీకరణ చేయుటకు అనువుగా ఉన్న పాఠశాలలను గుర్తించేందుకు పిపిటి ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాఠశాలలు పునర్వ్యవస్థీకరణ లోభాగంగా ఒక్క విద్యార్థి కూడా డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని అధికారులును ఆదేశించారు. ముఖ్యంగా తీర ప్రాంతం గ్రామాలు పిల్లలు డ్రాప్ అవుట్స్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలకు చక్కటి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. పునర్వ్యవస్థీకరణపై విద్యార్థుల తల్లిదండ్రులకు అర్ధమయ్యే రీతిలో అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. ఒకరిద్దరూ ఉన్న పాఠశాలల కన్నా, ఎక్కువ మంది విద్యార్థులు కలిగిన పాఠశాలలో చదువుకోవడం ద్వారా ఒకరి నుండి ఒకరికి అనేక విషయములు తెలుసుకోవడానికి వీలవుతుందని,తద్వారావారికిమంచి ఆలోచనలు, తెలివితేటలు కలుగుతాయి అన్నారు. ఈ విషయం ప్రతి విద్యార్థుల తల్లిదండ్రుతో ఒకటికి రెండుసార్లు మాట్లాడి అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి. ఎక్కువమంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించాలని అన్నారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలను రాబట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు, యలమంచిలి మండలాల ఎంఈఓ లు పి.పుష్పరాజ్యం, జి.జాన్ ప్రభాకర్, జి.వీరాస్వామి, ఎన్ వి ఎస్ జి శర్మ, డి.సుభకరరావు, కె.వెంకట రామకృష్ణ రాజు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు డిమాండ్**

కోట ఫిబ్రవరి 3 (శ్రీచక్ర) : రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక. కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో పనబాక కోటేశ్వరరావు మాట్లాడుతూ నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వరి కోతలు జరుగుతున్నాయని ఉమ్మడి జిల్లాలోని సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గం రైతాంగం మద్దతు ధర కోల్పోయి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారన్నారు. ప్రస్తుతం మన జిల్లాలో డెల్టా ప్రాంతంలో వరి కోతలు ప్రారంభమయ్యాయని,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 19550 రూపాయలు ఉండగాబిపిటి రకం ధాన్యం పుట్టి 16 వేలకుకే ఎన్ ఎం 17వేల రూపాయలకు రైతుల అమ్ముకుంటున్నారని గుర్తు చేశారు. రైతాంగం ఈ సీజన్లో వ్యవసాయ పెట్టుబడులు కొంత అధికంగానే వ్యయం చేయాల్సి వచ్చింది. కనీస మద్దతు ధరలు లభించకుండానే రైతుల విక్రయాలు జరుగుతుండడం ఆందోళనకరంగా ఉందని పనబాక. కోటేశ్వరరావు తెలిపారు. కనీస మద్దతు ధర రైతుకు లభించేందుకుగాను ఆర్ బి కే ల ద్వారా కొనుగోలు జరిగేటట్టు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు



# బాలికలకు భరోసానిద్దాం, సమాన హక్కులు కల్పించి సమాజంలో గౌరవంగా ఎదగనిద్దాం

**ఆడపిల్లల ఆత్మరక్షణ మనఅందరి సామాజిక బాధ్యత**

**రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రసిక్షన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ...**







పెనుమంట్ర/భీమవరం ఫిబ్రవరి 3, శ్రీ చక్రబాలికలకు అన్ని విధాలుగా అండగా నిలవడంతోపాటు, వారి బంగారు భవిష్యత్తుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం పెనుమంట్ర మండలం మార్టేరు - నెగ్గిపూడి గ్రామం శ్రీ వేణుగోపాలస్వామి ఉన్నత పాఠశాలలో “ఆడపిల్లల ఆత్మరక్షణ” కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు శ్రీమతి చదలవాడ నాగరాణి జిల్లాలో మొట్టమొదటిగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రసిక్షన్ శిక్షణ కార్యక్రమాలు జిల్లాలో ఈ రోజు నుండి మార్చి 15 వ తేదీ వరకు 32 రోజులు పాటు పని దినాలలో ప్రతి పాఠశాలలో రోజుకు ఒక గంట చొప్పున 20 రోజులు పాటు, జిల్లాలో ప్రతి పాఠశాలలో జరిగేలా చర్యలు తీసుకున్నామని, మార్చి 15 వ తేదీలోగా పూర్తయ్యాలా కార్యక్రమాన్ని డిజైన్ చేశామన్నారు. రూపేష్ వెల్ఫేరు సొసైటీ నుండి 50 మంది కరాటే ఉపాధ్యాయులను కేటాయించామన్నారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాలికలు విద్యలో రాణించడంతోపాటు బలంగా ఉండటం మరియు ఆత్మవిశ్వాసంతో సాధికారత అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బాలికలు తమను తాము రక్షించుకునే నైపుణ్యాలు మరియు విశ్వాసంతో సాధికారత కల్పించేందుకు రూపొందించ బడిన పరివర్తనాత్మక స్వీయ-రక్షణ శిక్షణా కార్యక్రమం అన్నారు. ఈ చొరవ శారీరక ఆత్మరక్షణపై దృష్టి పెట్టడమే కాకుండా బాలికలలో భద్రత, అవగాహన మరియు స్థితిస్థాపకత యొక్క భావాన్ని కలిగించడం కూడా లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగు తుందన్నారు. మాస్టరింగు సెల్ఫ్- డిఫెన్స్ - జూడో, టైక్వాండో మరియు కరాటేలో బలం మరియు చురుకుదనం పెంపొందించడానికి శిక్షణ ఇస్తుందన్నారు. ప్రమాదాన్ని ముందుగానే గుర్తించడం, అసురక్షిత పరిస్థితులను గుర్తించడం మరియు సమర్థ వంతంగా స్పందించడం ఎలాగో నేర్చుకోవాలో తెలియజేస్తారన్నారు. తమ కోసం మరియు ఇతరుల కోసం నిలబడటం,బాలికలలో ధైర్యం మరియు సంఘీభావాన్ని ప్రోత్సహించడం జరుగు తుందన్నారు. సపోర్ట్ సిస్టమ్‌లకు యాక్సెస్, మహిళల హెల్ప్‌లైన్‌లు మరియు చట్టపరమైన వనరుల వినియోగంపై బాలికలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. హెల్తీ వర్సెస్ అన్‌హెల్తీ బిహేవియర్‌ని అర్థం చేసుకోవడం,వ్యక్తిగత భద్రత మరియు శ్రేయస్సు గురించి అవగాహన ప్రతి ఒక్కరికీ కల్పించడం జరుగుతుందని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ శక్తివంతమైన కార్యక్రమం 80 ప్రాథమికోన్నత పాఠశాలలు మరియు 230 ఉన్నత పాఠశాలలకు చేరుకుంటుందని, 6 నుండి 9 తరగతుల వరకు సుమారు 25,000 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుస్తోందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ఈ యువకులు ఆత్మరక్షణ నైపుణ్యాలను మాత్రమే కాకుండా నావిగేట్ఎ చేయగల విశ్వాసాన్ని కూడా పొందుతారని, ప్రపంచం నిర్భయంగా ఈ కార్యక్రమం కేవలం శిక్షణ కంటే ఎక్కువ ప్రతి అమ్మాయికి సురక్షితమైన, బలమైన మరియు మరింత సాధికారత కలిగిన భవిష్యత్తు వైపు ఉద్యమంలా శిక్షణ సాగుతుందన్నారు .ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆడపిల్లలు ఆత్మరక్షణ శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని అలవర్చు కుంటారని,ప్రతి సమస్యని ఒంటరిగా ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఏ విధంగా ఆత్మస్థైర్యంతో జీవితంలో ముం దుకు వెళ్లాలో అవగాహన కల్పిస్తారని అన్నారు. 18 ఏళ్ల వచ్చేవరకు చదువు మానేయకుండా ముందుకు వెళ్ళాలని, సెల్ ఫోన్లు,టాబ్లు చూడటం తగ్గించాలని కాలం విలువ తెలుసుకుని నిరంతరం చదువుపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. బాలిక లకు సామాజికంగా,ఆర్థికంగా, మానసికంగా భరోసానిచ్చి అండగా ఉండాలని పిలుపు నిచ్చారు. బాలికలకు అన్ని విధాలా భరోసా ఇచ్చి వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు అన్ని విధాలుగా కృషి చేద్దామన్నారు. జిల్లా యంత్రాంగం తరపున బాలికలకు సంపూర్ణ సహకారాన్ని,భద్రతను అందిస్తామని హామీ ఇచ్చారు. బాలికలు, మహిళలుపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. బాలికల సాధికారత కోసం అత్యంత శక్తివంతమైన సాధనాల్లో విద్య ఒకటని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని ఆరోగ్య వంతమైన జీవితాలను గడుపుతారన్నారు. ఉన్నత చదువు వలన వివాహాన్ని ఆలస్యం చేసే అవకాశం ఉందని, తక్కువ పిల్లలను కలిగి ఉండి పేదరికంలేని సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. బాలికలు వారు కోరుకున్న చదువులు,ఆరోగ్యంతో పాటు రక్షణ కల్పిస్తే నవసమాజ నిర్మాణానికి పునాది పడుతుంది అని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,సర్వశిక్ష అభియాన్ ఏపిసి పి.శ్యామ్ సుందర్,కమ్యూనిటీ ఇన్మ్యూషన్ అధికారి వై.చంద్ర శేఖర్,తహాశీల్దారు ఏ.వై. రవికుమార్,యంపిడివో పి.శామ్యూల్,మండల విద్యాశాఖ అధికారులు ఉంగరాల నాగేశ్వరరావు, వై.లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.చిన సూర్యనారాయణ రెడ్డి, విశ్రాంత ఫిజికల్ డైరెక్టరు కర్రి కృష్ణారెడ్డి,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జాలెం చిన్న, ఉపాధ్యాయులు,నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో నిరంతరం ప్రమాదాలు

కోట ఫిబ్రవరి 3 (శ్రీచక్ర) : ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం రాత్రి 7 గంటల సమయంలో నెల్లూరు నుండి కోట పట్టణానికి వస్తున్న ఓ కారు విద్యానగర్ బాలభారతి స్కూల్ వద్ద హెచ్చరిక బోర్డు లేని డివైడర్ ఉండడంతో ఒక్కసారి కారు డివైడర్ ని ఢీ కొని మధ్యలోకి దూసుకుపోయింది. అయితే కారు లో ప్రయాణిస్తున్న వారికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం కారు లో ప్రయాణిస్తున్న వారి బంధువులు, స్థానికులు సాయంతో వెంటనే జేసీబీ ద్వారా కారు ను తొలిగించారు. అదేచోట ఇప్పటికీ మరెన్నో ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు నియమాలును పాటించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలనీ స్థానిక ప్రజలు కోరుతున్నారు.





# స్పోర్ట్స్ న్యూస్

# సంజూ శాంసన్ గాయంపై బిగ్ టెన్షన్!!.. ఇప్పుడెలా ఉందంటే?

ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టీ20లో సంజూ శాంసన్ గాయపడిన సంగతి తెలిసిందే. దీంతో అతడు ఐపీఎల్ 2025 సీజన్ లో పాల్గొంటాడా లేదా అనే అనుమానం క్రికెట్ అభిమానుల మదిలో మెదులుతోంది. ఇంతకీ అతడి గాయం తీవ్రత ఎలా ఉందో తెలుసుకుందాం.రీసెంట్ గా దక్షిణాఫ్రికాపై రెండు శతకాలతో అదిరే ప్రదర్శన చేసిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ సంజూ శాంసన్.. తాజాగా స్వదేశంలో జరిగిన ఇంగ్లాండ్ టీ20 సిరీస్ లో



నిరాశపరిచాడు. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి మ్యాచ్ లో 26 పరుగులతో ఫర్వాలేదనిపించిన అతడు.. ఆ తర్వాత వరుసగా 5, 3, 1, 16 రన్స్ చేసి విఫలమయ్యాడు. ఐదో టీ20లో అతడు ధాటిగానే ఇన్నింగ్స్ ప్రారంభించినప్పటికీ.. జోరును కొనసాగించలేకపోయాడు. ఈ క్రమంలో అతడి వేలికి గాయమైంది. ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ లో ఈ దెబ్బ తాకింది. మైదానంలోకి ఫిజియో వచ్చి కాసేపు పరిశీలించి సంజూను బయటకు తీసుకెళ్లాడు. దీంతో సంజూ స్థానంలో ధ్రువ్ జురెల్ ను ఆడించారు.సంజూ మైదానాన్ని వీడడంతో అతడి గాయం తీవ్రత ఎలా ఉందో అని క్రికెట్ ఫ్యాన్స్ కాస్త కంగారు పడ్డారు. అయితే అతడి గాయం అంత పెద్దది కాదని తెలిసింది. ముందు జాగ్రత్తగా గాయం తీవ్రత పెరగకుండా ఉండేందుకు విశ్రాంతినిచ్చారని సమాచారం అందింది. త్వరలోనే జరగబోయే ఐపీఎల్ ను దృష్టిలో పెట్టుకుని.. అతడి గాయాన్ని ఇండియన్ మెడికల్ టీమ్ తో పాటు రాజస్థాన్ రాయల్స్ దగ్గరగా పరిశీలిస్తోందట. ఐపీఎల్ కు మరింత సమయం ఉంది కాబట్టి అతడు త్వరగానే కోలుకునే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. ఏదేమైనా సంజూ శాంసన్ గాయంపై స్పష్టత రావాలంటే అధికారిక ప్రకటన చేసే వరకు వేచి ఉండాల్సిందే.ఇంకా తాజాగా జరిగిన ఐదో టీ20లో సంజూ ఓ ఘనత కూడా సాధించాడు. టీమిండియా ఓపెనింగ్ జోడీ రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్‌తో కలిసి ఎలైట్ క్లబ్‌లో చోటు సంపాదించుకున్నాడు. ఈ మ్యాచ్ లో తన ఇన్నింగ్స్ ను సిక్సర్‌తో ప్రారంభించిన సంజూ.. అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరఫున ఓ మ్యాచ్‌లో మొదటి బంతికే సిక్స్ బాదిన మూడో క్రికెటర్‌గా నిలిచాడు. అంతకుముందు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ ఈ ఫీట్ ను టచ్ చేశారు.

# కోహ్లీ, రోహిత్ రీఎంట్రీ.. ఇంగ్లండ్‌తో తొలి వన్డే ఆడే భారత తుది జట్టు ఇదే!



ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకున్న టీమిండియా మరో కీలకపోరుకు సిద్ధమైంది. అప్‌కమింగ్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. గురువారం నాగ్‌పూర్ వేదికగా జరిగే తొలి వన్డేతో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో బరిలోకి దిగే జట్టే ఈ సిరీస్ ఆడనుంది. మెగా టోర్నీకి ముందు ఈ మూడు వన్డేలను టీమిండియా సన్నాహకంగా ఉపయోగించుకోనుంది.టీ20 సిరీస్‌కు దూరంగా ఉన్న సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో టీమిండియా కాంబినేషన్ ఎలా ఉంటుదనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వెన్ను నొప్పితో జస్‌ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నాడు. దాంతో పేస్ విభాగాన్ని ఎవరు నడిపిస్తారనేది కూడా చర్చనీయాంశమైంది.రోహిత్ శర్మకు జతగా ఎవరు ఓపెనింగ్ చేస్తారు? వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్, కేఎల్ రాహుల్‌లో ఎవరికి చోటు దక్కుతుందనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా మారాయి. ఈ సందేహాలన్నింటికీ ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో పరిష్కారం లభించనుంది. ఇప్పటికే ఈ సిరీస్ బరిలో నిలిచే ఆటగాళ్లు నాగ్‌పూర్ చేరుకొని బీసీసీఐ నిర్వహిస్తున్న ప్రీ- ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొన్నారు.ఓపెనింగ్ జోడీలో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం చూస్తే.. యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. అప్పుడు గిల్ ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్ చేసే ఛాన్స్ ఉంది. వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్‌కు బదులు కేఎల్ రాహుల్ బరిలోకి దిగుతాడు. ఒకవేళ గిల్‌ను ఓపెనర్‌గా పరిగణలోకి తీసుకుంటే రిషభ్ పంత్ వికెట్ కీపర్‌గా ఆడుతాడు. అప్పుడు కేఎల్ రాహుల్ బెంచ్‌కే పరిమితమవుతాడు. యశస్వి జైస్వాల్ జట్టులోకి వస్తే శ్రేయస్ అయ్యర్ బెంచ్‌కు పరిమితం కానున్నాడు.విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా మిడిలార్డర్‌లో ఆడనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగే అవకాశం ఉంది. జడేజా రాకతో అక్షర్ పటేల్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్‌లు ప్రధాన పేసర్లుగా ఆడనున్నారు. దుబాయ్ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలించనున్న నేపథ్యంలో టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తోనే బరిలోకి దిగే ఛాన్స్ ఉంది.రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్(కీపర్)/కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ షమీ.

వన్డే సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు:రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్(కీపర్), కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, మహమ్మద్ షమీ,

# 'నా 4ఏళ్ల మేనల్లుడు బుమ్రాలా భయపెట్టాడయ్యా!.. పీడకలలా వెంటాడుతున్నాడు'

రీసెంట్ గా ముగిసిన టీమిండియా - ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా అసాధారణ ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. ఐదు టెస్ట్ మ్యాచులగా సాగిన ఈ సిరీస్ లో ఆస్ట్రేలియన్ బ్యాటింగ్ లైనప్‌ను కుదేలు చేసిన ఈ పేసర్.. అత్యధిక వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును కూడా అందుకున్నాడు. అయితే అతడు.. తన భీకర ప్రదర్శనతో ఆసీస్ ఆటగాళ్లతో వణుకు పుట్టించినట్లుగా అర్థమవుతోంది. అతడి ప్రదర్శనను వాళ్లు ఇంకా మర్చిపోలేదని తెలుస్తోంది. తాజాగా ఆసీస్ ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ మాటల ద్వారా ఇది స్పష్టమైంది.మిచెల్ మార్ష్ తాజాగా ఆస్ట్రేలియా క్రికెట్ అవార్డ్స్ లో మాట్లాడుతూ.. బుమ్రా గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. తన నాలుగేళ్ల మేనల్లుడు బుమ్రా తరహాలో బౌలింగ్ చేశాడని గుర్తు చేసుకున్న అతడు.. రీసెంట్ గా బుమ్రా చేసిన ప్రదర్శన ఓ పీడకలలా తనను ఇంకా వెంటాడుతోందని అన్నాడు. “నాలుగేళ్ల వయసున్న నా చిన్న మేనల్లుడు టెడ్ తో రీసెంట్ గా బ్యాక్ యార్డ్ క్రికెట్ ఆడాను. అతడు బుమ్రా స్టైల్ లో బంతులు సంధించాడు. బుమ్రా ప్రదర్శన ఓ పీడకలలా నన్ను వెంటాడింది..(నవ్వుతూ)” అని అన్నాడు.రీసెంట్ గా ఆస్ట్రేలియాతో ముగిసిన టెస్ట్ సిరీస్.. మిచెల్ మార్ష్ కెరీర్ లో మర్చిపోలేనిదిగా మిగిలిపోతుందనే చెప్పాలి. ఆల్ రౌండర్ గా అతడు ఈ సిరీస్ లో కీలక పాత్ర పోషిస్తాడని, అద్భుతంగా రాణిస్తాడని క్రికెట్ అభిమానులు ఆశించారు. కానీ మార్ష్ తన పేలవ ప్రదర్శనతో నిరాశపరిచాడు. దీంతో ఐదో టెస్ట్ లో అతడిని పక్కన కూడా పెట్టారు.స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడటంపై ఇంకా స్పష్టత రాలేదు. బోర్డర్-గావస్కర్ చివరి టెస్టులో వెన్నెముకకు గాయం కావడం వల్ల అతను మైదానం నుంచి వీడాడు. అయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీకి బుమ్రాను సెలక్ట్ చేశారు.

# ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య చివరి టీ20.. స్టేడియంలో సందడి చేసిన రిషి సునాక్





బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన చివరి-ఐదో టీ20 మ్యాచ్‌కు హాజరయ్యారు. తన మామ, ఇన్ఫోసిస్ చీఫ్ నారాయణమూర్తి తో కలిసి మ్యాచ్ వీక్షించారు. ఈ సందర్భంగా ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించి సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సునాక్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.జైపూర్‌లో ఐదు రోజులపాటు జరుగుతోన్న లిటరేచర్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు శుక్రవారం రిషి సునాక్ భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. శనివారం అక్కడ జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. అనంతరం ముంబైకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం స్థానిక పార్సీ జింఖానాకు వెళ్లి కాసేపు సరదాగా బ్యాట్ పట్టారు. అక్కడి వారితో కాసేపు క్రికెట్ ఆడుతూ ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సైతం రిషి సోషల్ మీడియాలో షేర్ చేశారు.కాగా, ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన చివరి-ఐదో టీ20 మ్యాచ్‌లో 248 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ బ్యాటర్లు భారత్ బౌలర్ల దాటికి విలవిలలాడారు. క్రీజ్‌లో నిలవలేక పోయారు. ఫలితంగా కేవలం 10.3 ఓవర్లలోనే 97 పరుగులకు ఆలౌట్ అయ్యారు. దీంతో 150 పరుగుల తేడాతో టీం ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2 తేడాతో సొంతం చేసుకుంది.

# తెలంగాణ బిడ్డకు అరుదైన గౌరవం!

మహిళల అండర్ 19 ప్రపంచకప్ 2025 విజేత, తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు అరుదైన గౌరవం దక్కింది. మలేషియా వేదికగా జరిగిన మహిళల అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో సౌతాఫ్రికాను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసి వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది. భారత విజయంలో గొంగడి త్రిష కీలక పాత్ర పోషించింది. సంచలన బ్యాటింగ్‌తో పాటు అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది.



ఫైనల్లోనూ గొంగడి త్రిష(33 బంతుల్లో 8 ఫోర్లతో 44 నాటౌట్) అదరగొట్టింది. బౌలింగ్‌లోనూ 3 వికెట్లు తీసింది.అయితే ఈ టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాళ్లతో ఐసీసీ.. టోర్నీ ఆఫ్ ది టీమ్‌ను ప్రకటించింది. ఈ జట్టులో గొంగడి త్రిషతో పాటు నలుగురు భారత ఆటగాళ్లకు చోటు దక్కింది. త్రిషతో పాటు జి కమలిని, ఆయుషి శుక్లా, వైష్ణవి శర్మ ఈ జట్టుకు ఎంపికయ్యారు. ఈ టోర్నీలో 11 వికెట్లతో హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచిన సౌతాఫ్రికా క్రికెటర్ కైలా రేనెకేను సారథిగా ఎంపిక చేసింది.ఈ టోర్నీలో గొంగడి త్రిష 77.25 సగటుతో 309 పరుగులు చేసింది. ఇందులో ఓ అజేయ శతకం కూడా ఉంది. టోర్నీ టాపర్‌గా నిలవడమే కాకుండా.. బౌలింగ్‌లో 7 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. మరో భారత ప్లేయర్ జి కమలిని 35.75 సగటుతో 143 పరుగులు చేసింది. ఆయుషి శుక్లా 14 వికెట్లు తీయగా.. వైష్ణవి శర్మ 17 వికెట్లు పడగొట్టాడు.ఐసీసీ అండర్ 19 బెస్ట్ టీమ్:

గొంగడి త్రిష, జెమ్మా బోథా, దేవినా పెర్రిన్, జి కమలిని, కావోయిమ్‌హే బ్రే, పూజ మహతో, కైలా రేనెకే, కేటీ జోన్స్, ఆయుషి శుక్లా, చమోడి ప్రబోద, వైష్ణ విశర్మ, న్తాబిసెంగ్

# గంభీర్.. మనకు ఛీటింగ్ చేయాల్సిన అవసరం లేదు: సునీల్ గవాస్కర్

టీమిండియా బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై తీవ్ర చర్చ జరుగుతోంది. భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ సైతం.. కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌ను తప్పుబట్టాడు. ఛీటింగ్ చేసి గెలవాల్సిన అసవరం లేదని టీమిండియా మేనేజ్‌మెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇంగ్లండ్‌తో పుణె వేదికగా జరిగిన నాలుగో టీ20లో శివమ్ దూబే హెల్మెట్‌కు బంతి బలంగా తాకడంతో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా హర్షిత్ రాణా బరిలోకి దిగిన విషయం తెలిసిందే. అతను మూడు వికెట్లు తీసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు.అయితే శివమ్ దూబే స్థానంలో హర్షిత్ రాణా ఆడించడం అన్యాయమని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. శివమ్ దూబేకు హర్షిత్ రాణా ఏ మాత్రం సరిపోలే ఆటగాడు కాదన్నాడు. మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్ టీమిండియాకు మేలు చేసేలా నిర్ణయం తీసుకున్నారని, ఈ తప్పిదాన్ని అంగీకరించాలని కెవిన్ పీటర్సన్ సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేశాడు.ఇంగ్లండ్ మాజీ క్రికెటర్, సీనియర్ రిఫరీ క్రిస్ బ్రాడ్ ఐసీసీపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. రిఫరీలు పక్షపాతంతో వ్యవహరించడం సరికాదన్నాడు. తాజాగా ఈ వ్యవహారంపై స్పందించిన సునీల్ గవాస్కర్.. టీమిండియా మేనేజ్‌మెంట్ తీరును తప్పుబట్టాడు. కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌ను తప్పుబట్టాడు.'పుణె మ్యాచ్‌లో శివమ్ దూబే చివరి వరకు బ్యాటింగ్ చేశాడు. ఆఖరి ఓవర్‌లో మరో రెండు బంతులు ఉండనగా.. హెల్మెట్‌ను బంతి తాకింది. అప్పటికి అతను కంకషన్ గాయానికి గురవ్వలేదు. బ్యాటింగ్ కొనసాగించాడు. ఆ తర్వాత కంకషన్ సబ్‌స్టిట్యూట్‌ను అనుమతించడం సరైంది కాదనిపిస్తోంది. ఒకవేళ సబ్‌స్టిట్యూట్ తీసుకోవాలనుకుంటే అతన్ని ఫీల్డింగ్ వరకే పరిమితం చేయాల్సింది. బౌలింగ్ చేయించడం సరికాదు. శివమ్ దూబేకు హర్షిత్ రాణా ఏమాత్రం సరిపోలే ఆటగాడు కాదు. ఒక ఎత్తు ఉన్నంత మాత్రానా సరిపోదు. కాబట్టి ఇంగ్లండ్ విమర్శలు చేయడంలో తప్పు లేదు. భారత్ వంటి అద్భుతమైన జట్టు ఇలా ఛీటింగ్ చేసి గెలవాల్సిన అవసరం లేదు.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.



# పచ్చి బొప్పాయితో ఆరోగ్యంలో అద్భుతాలు జరుగుతాయ్.. ట్రై చెయ్యండి



మనకు శారీరక ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో బొప్పాయి ఒకటి. బొప్పాయిని పండుగా మాత్రమే కాదు పచ్చి బొప్పాయిని తినడం వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పచ్చి బొప్పాయిని కూర వండుకొని తింటే దానిలో ఉండే పోషకాలు మన శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. పచ్చి బొప్పాయిలో పపైన్ అనే శక్తివంతమైన దీర్ఘ ఎంజైమ్ ఉంటుంది. ఇది మన కడుపుబ్బరాన్ని తగ్గిస్తుంది. పచ్చి బొప్పాయితో బరువుకు చెక్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణశక్తిని పెంచడంలో ఎంతగానో దోహదం చేస్తుంది. పచ్చి బొప్పాయి లో ఉండే పోషకాలతోటి శరీర బరువు తగ్గే అవకాశం ఉంటుంది. పచ్చి బొప్పాయిలో క్యాలరీలు తక్కువగా ఉండి ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్న కారణంగా ఇది తినడం వల్ల కడుపు నిండుగా అనిపిస్తుంది. బొప్పాయి ఆకలిని నియంత్రిస్తుంది. దీని వల్ల శరీర బరువు తగ్గే అవకాశం ఉంటుంది. ఆ దర్శకుడితో డేటింగ్ కన్ఫర్మ్ చేసిన సమంత...? పచ్చి బొప్పాయిలో ఫుల్ పోషకాలు పచ్చి బొప్పాయి లో బీటా కేరోటిన్లు, విటమిన్ ఏ పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల పచ్చి బొప్పాయి తింటే కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. పచ్చి బొప్పాయిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీనివల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. మన శరీరానికి పోరాడే శక్తిని ఇస్తుంది. పచ్చి బొప్పాయి లో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ అధికంగా ఉంటాయి. ఇవి న్యాచురల్ గా మన శరీరంలోని వ్యర్థాలను డిటాక్సిఫై చేస్తాయి. పచ్చి బొప్పాయితో డయాబెటిస్ కంట్రోల్ దీనివల్ల చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది. మొటిమలు తగ్గుతాయి. పచ్చి బొప్పాయి లో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కర స్థాయిలు కంట్రోల్లో ఉంటాయి. పచ్చి బొప్పాయి లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. పచ్చి బొప్పాయి లో విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు బీటా కెరోటిన్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్ మరియు ఇంఫ్లేషన్ ను తగ్గిస్తాయి. రైతులకు గుడ్ న్యూస్.. రూ.5 లక్షల రణం.. 35 పైసాలే వడ్డీ..! 5 పచ్చి బొప్పాయిలో లివర్ క్లీన్ పచ్చి బొప్పాయిలో కాలేయాన్ని శుభ్రపరిచే గుణాలు మెండుగా ఉంటాయి. పచ్చి బొప్పాయి కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాన్ని తగ్గిస్తుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే పచ్చి బొప్పాయిని ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన శరీరానికి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.

# ఆవాలే కదా అని తీసి పారెయ్యకండి..

మన ఇళ్లల్లో దొరికే అనేక పదార్థాలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. అటువంటి వాటిలో ఆవాలు ఒకటి. ఆవాలు అధిక పోషకాలను కలిగి ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన క్యాల్షియం, ఫైబర్, రాగి, విటమిన్ లను అందిస్తాయి. ఆవాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరాన్ని ఇన్ఫెక్షన్ల బారి నుంచి కాపాడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా ఆవాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఆవాలతో ఆరోగ్య ప్రయోజనాలు ఆవాలు మన చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. ఆవాల గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఆవాల గింజలను ఆహారంలో భాగంగా చేసుకుంటే జీర్ణక్రియ పెరుగుతుంది. ఆవాలను ఆహారంలో తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆవాలలో ఉండే అధిక ఫైబర్ మలవిసర్జనను సక్రమంగా జరిగేలా చేస్తుంది. అలాగే ఆవాలలో ఉండే ఎంజైములు శరీర కార్యకలాపాలను మెరుగుపరిచి మనకు ఆరోగ్యాన్ని ఇస్తాయి. రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'పై అల్లు అరవింద్ సెటైర్లు అవాలతో గుండెపోటుకు, చెడు కొలెస్ట్రాల్ కు చెక్ ఆవాలు మన హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.



ఆవాలు గింజలను తీసుకోవడం వల్ల ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీనివలన మన శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది ధమనులలో కొవ్వు పేరుకు పోవడాన్ని నిరోధిస్తుంది. ఆవాలు హృదయ వ్యాధులను తగ్గిస్తాయి. గుండెపోటు బారి నుంచి మనల్ని కాపాడతాయి. ఆహారంలో ఆవాలను భాగంగా చేసుకోవడం వల్ల ఎముకలు, దంతాలు బలపడతాయి. ఎముకలకు, చర్మానికి ఆవాలతో మేలు శరీరానికి కావలసిన సెలీనియం లభిస్తుంది. దీనివల్ల ఎముకల సాంద్రత మెరుగుపడుతుంది. దంతాల ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఆవాలు దంతాల నొప్పులను తగ్గించి చిగుళ్ల వాపులను నివారించి దంతాలకు బలాన్ని చేకూరుస్తాయి. ఇక ఆవాలు మన చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి. మన చర్మాన్ని తేమగా ఉంచేలా చేస్తాయి. ఆవాల గింజలను తీసుకోవడం వల్ల మొటిమలు తగ్గుతాయి. చర్మ రంధ్రాలలో పేరుకుపోయిన మురికిని ఆవాలు తొలగిస్తాయి. జుట్టు ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఆవాలలో ఉన్న విటమిన్లు, ఖనిజాలు చర్మానికి పోషణను అందిస్తాయి. అలాగే చర్మం వాపును, ఎరుపును తగ్గిస్తాయి. ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీనివల్ల చర్మం సాఫ్ట్ గాను ముడతలు లేకుండా ఉంటుంది. ఆవాలు మన జుట్టు ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఆవాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లతోపాటు కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్లు మన శరీరానికి కావలసిన పోషకాలను అందించి ఇవి జుట్టు ప్రకాశవంతంగానూ ఆరోగ్యంగాను పెరిగేలా చేస్తాయి. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "ఈ ఆకులు రోజూ తింటే డయాబెటిస్ తో సహా వందల రోగాలకు చెక్! " ఆవాలతో అద్భుతమే జరుగుతుంది ఆవాలతో తెల్ల జుట్టు సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. జుట్టు రాలే సమస్యల నుంచి కూడా ఆవాలు ఉపశమనం కలిగిస్తాయి. మొత్తంగా ఆవాలు చూడడానికి చిన్నగానే అనిపించిన మన శరీరానికి అవి పెద్ద ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. కనుక ఆవాలను చిన్నచూపు చూడొద్దు.

# ఈ ఆకులు రోజూ తింటే డయాబెటిస్ తో సహా వందల రోగాలకు చెక్!

తమలపాకులు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే బోలెడన్ని ఔషధ గుణాలు ఉన్న తమలపాకులు మన ఆరోగ్యం పైన మిరాకిల్స్ చేస్తాయి అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. లెక్కకు మిక్కిలి అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టి మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే అద్భుతమైన ఔషధంగా తమలపాకులను చెప్పవచ్చు. అనేక అనారోగ్య సమస్యలకు సహజసిద్ధమైన వైద్యమైన తమలపాకులలో మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే ఎన్నో సుగుణాలు ఉన్నాయి. తమలపాకులలో గొప్ప ఔషధ గుణాలు తమలపాకుల్లో టానిన్లు, అల్కలాయిడ్ లు, ప్రోపీన్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. దీంతో తమలపాకులు మన శరీరంలో వాపులను. నొప్పులను తగ్గిస్తాయి. తమలపాకుల రసాన్ని మనం తీసుకుంటే అది మన మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణ సంబంధిత సమస్యలకు చక్కని పరిష్కారంగా కనిపిస్తుంది. శరీరంలో చిన్న చిన్న గాయాలకు తమలపాకు రసం రాసిన మంచి ఫలితం ఉంటుంది.ఇండస్ట్రీలో నెం.1 హీరో ఎవరో తెలుసా? తమలపాకులతో డయాబెటిస్ నియంత్రణ తమలపాకులు నోటి శుభ్రతను కాపాడతాయి. బ్యాక్టీరియాను అరికట్టి చిగుళ్ళు మరియు పళ్ళ ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. తమలపాకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతోపాటు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. డయాబెటిస్ పేషెంట్లకు తమలపాకులు ఓ గొప్ప వరంగా చెప్పవచ్చు. ఇక ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులతో బాధపడే వారికి ఆ నొప్పుల నుంచి తమలపాకులు ఉపశమనం కలిగిస్తాయి. సహజ యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్న తమలపాకులు ఆ పనిని చేస్తాయి. తమలపాకులతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు కూడా తమలపాకులు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి రక్తప్రసరణ మెరుగ్గా జరిగేలా చేసి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. తమలపాకులు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. కాలేయం ఆరోగ్యాన్ని కాపాడతాయి. అల్సర్లు రాకుండా చేస్తాయి. తమలపాకులో ఉండే ఆంటీ ఆక్సిడెంట్ల కారణంగా క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. తమలపాకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ లక్షణాలు కారణంగా వివిధ ఇన్ఫెక్షన్ల బారి నుంచి తమలపాకులు మనల్ని కాపాడతాయి.తమలపాకులతో సెక్స్ సామర్థ్యం పెంపు జలుబు, జ్వరం వంటి సమస్యలకు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. ఆస్తమా, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ ను తగ్గిస్తాయి. తమలపాకులు శారీరక ఆనందాన్ని పెంచుతాయి. తమలపాకులు సెక్స్ సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే తమలపాకులను ప్రతీరోజూ పరిమితంగా తీసుకుంటే మంచి ప్రయోజనం తప్పకుండా ఉంటుంది.

# మంచిదే కదా అని బ్రౌన్ రైస్ ఎక్కువగా తింటున్నారా?



బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైన ఆహారం, ఇది అనేక పోషక విలువలను కలిగి ఉంది. ఇది తెల్ల బియ్యం కంటే తక్కువ ప్రాసెస్ చేయబడుతుంది, అందువలన దానిలో ఎక్కువ ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ , యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. మధుమేహాన్ని, అధిక బరువునియంత్రించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైనది అయినప్పటికీ, దానిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఆ దుష్ప్రభావాలను చూద్దాం.. బ్రౌన్ రైస్‌తో వచ్చే దుష్ప్రభావాలు: ఓనీతీవ బ్రౌన్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిదే అయినప్పటికీ, ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ , విరేచనాలు వంటి సమస్యలు వస్తాయి. బ్రౌన్ రైస్‌లో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొన్ని ఖనిజాల శోషణను తగ్గిస్తుంది. దీని వలన ఐరన్, జింక్, కాల్షియం వంటి ఖనిజాల లోపం ఏర్పడే ప్రమాదం ఉంది.ఈ రైస్‌లో ఆర్సెనిక్ అనే విషపూరిత మూలకం ఉంటుంది. ఇది ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హాని చేస్తుందిఆ దర్శకుడితో డేటింగ్ కన్ఫర్మ్ చేసిన సమంత...? బ్రౌన్ రైస్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. కొంతమందికి బ్రౌన్ రైస్ జీర్ణం కావడం కష్టంగా ఉంటుంది. దీని వలన కడుపు నొప్పి, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. కొంతమందికి ఈ రైస్ పడకపోవచ్చు. దీని వలన చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. బ్రౌన్ రైస్ కొన్ని రకాల మందులతో ప్రతిస్పందిస్తుంది . బ్రౌన్ రైస్ ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, దానిని మితంగా తీసుకోవడం ముఖ్యం. మీరు ఏదైనా మందులు వాడుతుంటే, బ్రౌన్ రైస్ తీసుకోవడానికి ముందు డాక్టర్‌ను సంప్రదించండి. ఖనీలివతీవట ఃఎ బ్రౌన్ రైస్ ను వివిధ రకాలుగా వండవచ్చు. దీనిని అన్నం, బిర్యానీ, పులావ్ , ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. బ్రౌన్ రైస్ ను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే మితంగా వాడటమే ఆరోగ్యానికి అన్ని విధాల మంచిది.

# గుడ్డులోని పచ్చసొనను పక్కన పెడుతున్నారా? అయితే మీరు ఎంత నష్టపోతున్నారో తెలుసా?

గుడ్డులోని పచ్చసొనలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటుందని చాలా మంది నమ్ముతారు. దీని కారణంగా గుండె జబ్బులు వస్తాయని భావిస్తారు. కానీ ఇది నిజం కాదు. గుడ్డులోని పచ్చసొనలో ఉండేది మంచి కొలెస్ట్రాల్. ఇది గుండెకు హాని చేయదు. అంతే కాదు కొంతమంది పచ్చసొన బరువు పెంచుతుందని భావిస్తారు. కానీ ఇది కూడా నిజం కాదు. పచ్చసొనలో ప్రోటీన్ , కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి బరువును నియంత్రించడంలో సహాయపడతాయి. గుడ్డులోని పచ్చసొనలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. విటమిన్ ఎ, డి, ఇ, కె, బి విటమిన్లు, ఫోలేట్, కోలిన్ వంటి ముఖ్యమైన పోషకాలు పచ్చసొనలో ఉంటాయి. ఇవి శరీరం యొక్క సాధారణ పనితీరుకు అవసరం. 1. పోషకాలతో నిండినది: గుడ్డులోని పచ్చసొనలో విటమిన్ ఎ, డి, ఇ, కె, బి విటమిన్లు, ఫోలేట్ , కోలిన్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరం యొక్క సాధారణ పనితీరుకు అవసరం. ఆ దర్శకుడితో డేటింగ్ కన్ఫర్మ్ చేసిన సమంత...? 2. కంటి ఆరోగ్యానికి తోడ్పడుతుంది: పచ్చసొనలో లుటీన్ , జియాక్సంతిన్ అనే రెండు ముఖ్యమైన కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కంటికి చాలా మంచివి . వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత మరియు, కంటిశుక్లం వంటి సమస్యల నుండి రక్షించడంలో సహాయపడతాయి. 3. మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది: పచ్చసొనలో కోలిన్ అనే పోషకం ఉంటుంది, ఇది మెదడు అభివృద్ధికి, పనితీరుకు చాలా అవసరం. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి, అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. 4. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది: గుడ్డులోని పచ్చసొనలో కొలెస్ట్రాల్ ఉంటుంది, కానీ ఇది ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు . గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. "మేక మాంసం తిన్న తర్వాత ఈ ఆహారాలు తిన్నారో.. మీ ఆరోగ్యం డేంజర్ జోన్‌లో పడ్డట్లే!" 5. బరువు నిర్వహణకు సహాయపడుతుంది: గుడ్డులోని పచ్చసొన ప్రోటీన్, కొవ్వుతో నిండి ఉంటుంది, ఇది కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది. ఇది బరువు నిర్వహణకు, అధికంగా తినడాన్ని నివారించడానికి సహాయపడుతుంది. 6. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పచ్చసొనలో విటమిన్ ఎ , సెలీనియం వంటి పోషకాలు ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. 7. ఎముకలను బలపరుస్తుంది: పచ్చసొనలో విటమిన్ డి ఉంటుంది, ఇది కాల్షియంను గ్రహించడానికి , ఎముకలను బలపరచడానికి సహాయపడుతుంది. "రోటి పచ్చళ్ళలో ఫుల్ పోషకాలు.. రోటి పచ్చళ్ళతో ఆరోగ్య ప్రయోజనాలివే!" 8. చర్మం , జుట్టు ఆరోగ్యానికి తోడ్పడుతుంది: పచ్చసొనలో విటమిన్ ఎ , బయోటిన్ వంటి పోషకాలు ఉంటాయి, ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివి. గుడ్డులోని పచ్చసొన అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది పోషకాలతో నిండి ఉంది ,శరీరం యొక్క సాధారణ పనితీరుకు అవసరం.అయితే గుడ్డులోని పచ్చసొనను మితంగా తీసుకోవడం మంచిది. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తర్వాత గుడ్డు తీసుకోవడం మంచిది.






# లేడీ డాన్ గా సీనియర్ బ్యూటీ



బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషీ ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న సంగతి తెలిసిందే. ఎలాంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేయగల నటి. యాక్షన్ , థ్రిల్లర్, ఎమోషనల్ డ్రామా ఇలా రకరకాల బ్యాక్ డ్రాప్ లో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించింది. నటనతో విమర్శకుల ప్రశంసలందుకుంది. నటిగా తానో బ్రాండ్ అని బాలీవుడ్ లో ఎప్పుడో ముద్ర వేసింది. హాలీవుడ్ లో సైతం అమ్మడు సత్తా చాటింది. డెబ్యూతోనే ప్రశంసలందుకుంది. తాజాగా హ్యూమా ఖురేష్ మరో ప్రయోగానికి రెడీ అయింది. 'ఢిల్లీ క్రైమ్' సిరీస్ తో విలనీగా ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతోంది. 'ఢిల్లీ క్రైమ్' సిరీస్ మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడా సిరీస్ నుంచి థర్డ్ పార్ట్ మొదలవుతుంది. దీనిలో భాగంగా హ్యూమా ఖురేషీని విలన్ పాత్రలో నటించే అవకాశం వచ్చింది. రిచీ మెహతా విలన్ పాత్రకు హ్యూమా అంగీకరిస్తుందా? లేదా? అన్న సందేహంతోనే వెళ్లింది. కానీ పాత్ర విన్న వెంటనే హ్యూమా ఒప్పుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇందులో నేరస్తుల ఆకట్టించే డీసీపీ వర్తిక చతుర్వేదిని హ్యూమా ఢీ కొట్ట బోతుంది. ఆ రెండు పాత్రలు నువ్వా? నేనా? అన్న రేంజ్ లో సాగుతాయని సమాచారం. అంతే సహజంగానూ ఆ పాత్రలు ఉంటాయని సిరీస్ వర్గాలంటున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిజ జీవిత సంఘటనలు ఆధారంగా ఢిల్లీ క్రైమ్ మొదలైంది. ఇప్పటి వరకూ రిలీజ్ అయిన రెండు భాగాలు మంచి విజయం సాధించాయి. ఈ నేపథ్యంలో మూడవ భాగాన్ని తెరపైకి తెస్తున్నారు. షెపాలీ షా, రసికా దుగ్గల్, రాజేష్ తైలాంగ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇదే సిరీస్ లో మరికొంత మంది బాలీవుడ్ లో ఫేమస్ అయిన నటీనటులు, సింగర్లను కూడా భాగం చేయాలనుకుంటున్నారుట. ఆ వివరాలు త్వరలో బయటకు వస్తాయి. ఇంకా సిరీస్ లో చాలా మంది కొత్త వాళ్లు యాడ్ అవుతారని తెలుస్తోంది.



# సిద్ధు పాత సినిమాను మళ్లీ ఇలా..



'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' సినిమాలు యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ఇమేజ్ ని అమాంతం పెంచేసాయి. ఒక్కసారిగా సిద్దుకి యూత్ ఫాలోయింగ్ కూడా ఈ చిత్రాలతో పెరిగిపోయింది. వీటి కంటే ముందు సిద్దు రొమాంటిక్ ఎంటెర్టైనెర్స్ చేశాడు. వాటిలో ఒకటి 'కృష్ణ అండ్ హిజ్ లీల'. ఈ మూవీ కరోనా లాక్ డౌన్ టైంలో డైరెక్ట్ నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అయ్యింది. అయితే కరోనా సమయంలో రిలీజ్ కావడంతో ఎక్కువ యూత్ కి రీచ్ కాలేదు. రవికాంత్ పేరెపు దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. ఇందులో సిద్దుకి జోడీగా శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి హీరోయిన్స్ గా నటించారు. అయితే ప్రస్తుతం సిద్దుకి ఉన్న క్రేజ్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని థియేటర్స్ లో రిలీజ్ చేయబోతున్నారు ఫిబ్రవరి 14న వేలంటైన్స్ డే స్పెషల్ గా ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారు. రానా సమర్పణలో ఈ మూవీ థియేటర్స్ లోకి వస్తోంది. మూవీ ప్రమోషన్స్ ని కూడా రానా దగ్గరుండి చూసుకుంటున్నారు. యూత్ ఆడియన్స్ కి ఈ మూవీ బాగా కనెక్ట్ అయ్యే అవకాశం ఉందని అనుకుంటున్నారు. ఇక సినిమా పేరు కూడా మార్చేశారు. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే టైటిల్ ని ఈ సినిమాకి ఫిక్స్ చేశారు. ఈ కొత్త టైటిల్ తో న్యూ రిలీజ్ పోస్టర్ కూడా విడుదల చేశారు. శ్రీచరణ్ పాకాల ఈ సినిమాకి మ్యూజిక్ అందించారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా ఈ మూవీ ఉండబోతోంది. ఫిబ్రవరి 14న విశ్వక్ సేన్ 'లైలా', కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. అయితే ఈ సినిమాలు వాయిదా పడే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో వాలంటైన్స్ డే స్పేస్ ని 'ఇట్స్ కాంప్లికేటెడ్' భర్తీ చేస్తుందని అనుకుంటున్నారు. మరోవైపు రామ్ చరణ్ 'ఆరెంజ్' సినిమాని మరోసారి రీరిలీజ్ చేయబోతున్నారు. అయితే 'ఆరెంజ్' కంటే సిద్దు సినిమాకి ఎక్కువ ఆదరణ రావొచ్చని అనుకుంటున్నారు. ఓటీటీలో ఈ చిత్రాన్ని చాలా మంది చూడలేదు. చూసిన వాళ్ళు కూడా బిగ్ స్క్రీన్ ఎక్స్ పీరియన్స్ కోసం థియేటర్స్ కి వెళ్లే ఛాన్స్ ఉందని అనుకుంటున్నారు. మరి రానా ఐడియా ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.


# 12 ఏళ్ల కెరీర్‌లో పూజా హెగ్డే సంపాదన?

భారతదేశంలోని ప్రామిస్సింగ్ కథానాయికల్లో పూజా హెగ్డే ఒకరు. తెలుగు, తమిళం, హిందీలో అగ్రహీరోల సరసన నటించిన పూజా, కెరీర్ లో పలు బ్లాక్ బస్టర్ విజయాలను అందుకుంది. నేటితరంలో భారీ ఫాలోయింగ్, ప్రజాదరణ ఉన్న నటిగా గుర్తింపు తెచ్చుకుంది. దశాబ్దం పైగానే తన కెరీర్‌ని విజయవంతంగా కొనసాగిస్తోంది. 2012లో తమిళ చిత్రం 'ముగమూడి'తో పూజా హెగ్డే తెరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో జీవా కథానాయకుడిగా నటించాడు. 2016 చిత్రం మొహెంజో దారోతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టే ముందు దక్షిణాదిలో అత్యంత డిమాండ్ ఉన్న కథానాయికలలో ఒకరిగా పూజా పేరు మార్మోగింది. తెలుగులో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన పూజా బ్యాక్ టు బ్యాక్ అక్కినేని హీరోల సినిమాల్లో నటించింది. ఆ తర్వాత వరుసగా చరణ్, ఎన్టీఆర్, బన్ని, ప్రభాస్, మహేష్, దళపతి విజయ్ వంటి అగ్ర హీరోల సరసన అవకాశాల్ని అందుకుంది. బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్ లాంటి అగ్ర హీరోల సరసన పూజా అవకాశాల్ని అందుకుంది. అన్న వివరాల్లోకి వెళితే షాకిచ్చే విషయాలు తెలిసాయి. పూజా ఒక్కో సినిమాకి రూ. 3.5 -4.5 కోట్ల రేంజులో పారితోషికాలు అందుకుంటోంది. కమర్షియల్ ప్రకటనలతోను భారీగా ఆర్జిస్తోంది. పూజా తన సంపాదనను రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులుగా పెడుతోంది. పూజా ఇప్పటికే ముంబైలోని బాంద్రా ప్రాంతంలో 3బీహెచ్‌కే సీఫేసింగ్ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసింది. లైఫ్‌స్టైల్ ఆసియా కథనం ప్రకారం.. ఈ ఇంటి విలువ 6 కోట్లు. అలాగే హైదరాబాద్‌లో 4 కోట్ల విలువైన ఇల్లు ఉంది. ఈటైమ్స్ కథనం ప్రకారం.. ముంబైలో 45 కోట్ల విలువైన మరో 4000 చదరపు అడుగుల ఇంటిని కూడా పూజా హెగ్డే కొనుగోలు చేసింది. ఖరీదైన లగ్జరీ కార్లు పూజా సొంతం. పూజా దగ్గర 60 లక్షల విలువైన జాగ్వార్ కార్ ఉంది. అలాగే 2 కోట్ల విలువైన పోర్ష్చే కయెన్ కారు, 80 లక్షల విలువైన ఆడి క్యూ7 కార్ కూడా ఉన్నాయి. 2023లో 4 కోట్ల విలువైన రేంజ్ రోవర్ కారును కొనుగోలు చేసింది. అలాగే బ్రాండెడ్ బ్యాగులు, పర్సులు అంటే పూజాకు విపరీతమైన ఆసక్తి ఉంది. 1.4 లక్షల విలువైన ఎల్వి క్రోయిసెట్ హ్యాండ్‌బ్యాగ్ ని రెగ్యులర్ గా ధరిస్తుంది. 1.3 లక్షల విలువైన క్రిస్టియన్ డియోర్ హ్యాండ్‌బ్యాగ్,1.91 లక్షల విలువైన లూయిస్ విట్టన్ బ్యాగ్ ని కొనుగోలు చేసింది. పూజా హెగ్డే నికర ఆస్తుల విలువను పరిశీలిస్తే... ఈ బ్యూటీ ప్రధానంగా సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లతో భారీగా ఆర్జిస్తోంది. కొన్ని స్పెషల్ ఈవెంట్లతోను పూజా సంపాదిస్తోంది. దళపతి విజయ్ సరసన ఆమె 2022 చిత్రం బీస్ట్ విజయం సాధించాక తన పారితోషికాన్ని 14 శాతం మేర పెంచిందని కథనాలొచ్చాయి. 3.5 -4 కోట్ల మధ్య ప్రస్తుతం వసూలు చేస్తోందని కథనాలొచ్చాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో 27.5 మిలియన్ల మంది ఫాలోవర్లతో బ్రాండ్ పబ్లిసిటీఆలోను పూజా దూసుకుపోతోంది. ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్ కోసం దాదాపు 40 లక్షలు వసూలు చేస్తుందని సమాచారం. పూజా హెగ్డే నెలవారీ ఆదాయం దాదాపు 50 లక్షల వరకూ ఉంటుందని కథనాలొస్తున్నాయి. ప్రస్తుతం పూజా నికర ఆస్తుల విలువ 50 కోట్లు. ఇదంతా స్వీయ ఆర్జన ద్వారా దక్కినది. అలాగే పూజా డాక్టర్లు, లాయర్ల కుటుంబం నుంచి నటనా రంగంలో ప్రవేశించిన సంగతి తెలిసిందే. తాను నటి అవుతానని అనుకోలేదు. కానీ అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అగ్ర కథానాయికగా ఎదిగింది. ఇటీవల బ్యాక్ టు బ్యాక్ దళపతి విజయ్ సరసన అవకాశాలు అందుకుంటోంది. ఒక్కో సినిమాకి 4 కోట్లు తగ్గకుండా పారితోషికం అందుకుంటోంది.



# గేమ్ ఛేంజర్.. ఇది కరెక్ట్ కాదు..

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ రీసెంట్ గా గేమ్ ఛేంజర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కించగా.. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, తెలుగమ్మాయి అంజలి ఫిమేల్ లీడ్ రోల్స్ పోషించారు. చరణ్.. వైవిధ్యమైన పాత్రల్లో యాక్ట్ చేశారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు హై బడ్జెట్ తో నిర్మించిన ఆ సినిమా.. అనేక ఏళ్ల పాటు షూటింగ్ జరుపుకుంది. ఎట్టకేలకు ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది గేమ్ ఛేంజర్. జనవరి 12వ తేదీన భారీ అంచనాల మధ్య థియేటర్లలో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ అనుకున్న స్థాయిలో సినిమా మెప్పించలేకపోయింది. ఆడియన్స్ అంచనాలను అందుకోలేకపోయింది. దీంతో హీరో అండ్ క్యాస్టింగ్ ఖాతాల్లో ఫ్లాప్ వచ్చి చేరింది. అయితే సినిమా రిలీజ్ కు ముందు దిల్ రాజు.. శంకర్ తో కలిసి మంచి హిట్ కొడతానని అంచనా వేశారు. కచ్చితంగా మూవీ మెప్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కానీ అస్సలు అలా జరగలేదు. దీంతో సోషల్ మీడియాలో ట్రోల్స్ భారీగా కనిపించాయి. ఇప్పటికే టాలీవుడ్ లో వివిధ చిత్రాలు ఫ్లాప్ అయినా.. గేమ్ ఛేంజర్ విషయంలో మాత్రం ట్రోల్స్, మీమ్స్ ఓ రేంజ్ లో వచ్చాయి. అది యాంటీ ఫ్యాన్స్ చేశారో లేక నార్మల్ నెటిజన్లు అలా స్పందించారో తెలియదు కానీ కాస్తంత ఎక్కువే ఉన్నాయి. నిజానికి సినీ ఇండస్ట్రీలో ఏ హీరోకు అయినా దర్శకుడికి అయినా హిట్టులు, ఫ్లాపులు కామన్. ఎవరి కెరీర్ లో అయినా జరుగుతూనే ఉంటాయి. అలాంటి సమయంలో ట్రోల్స్ కనిపిస్తుంటాయి. కామెంట్స్ కూడా వినిపిస్తుంటాయి.. కానీ ఇప్పుడు గేమ్ ఛేంజర్ పై కామెంట్స్ చేసినట్లు.. ట్రోల్స్ చేసినట్లు ఎప్పుడూ జరగలేదని మెగా ఫ్యాన్స్ అంటున్నారు. టాలీవుడ్ ఇండస్ట్రీలోని పెద్దలు కూడా తెలుగు సినీ చరిత్రలో ఫ్లాప్ అయిన ఏకైక సినిమా గేమ్ ఛేంజర్ అన్న విధంగా ఎగతాళి చేయడం నిజంగా షాకింగ్ విషయమని చెబుతున్నారు. ఇలా మునుపెన్నడూ జరగలేదని.. గేమ్ ఛేంజర్ విషయంలో ఎందుకు జరిగిందోనని మాట్లాడుకుంటున్నారు. ఇది మంచి పరిణామం కాదని, సరైన పద్ధతి కాదని కామెంట్లు పెడుతున్నారు. మరి ఇప్పటికైనా ట్రోల్స్, మీమ్స్, కామెంట్స్ ఆగుతాయేమో వేచి చూడాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**